చక్కనయ్యా చందమామా ఎక్కడున్నావూ.. నీవు లేక దిక్కులేని చుక్కలైనామూ ||2||

మొన్న పున్నమి రాతిరి నీవొడిని నిద్దురపోతిమి ||2||

తెల్లవారి లేచి చూచి తెల్లబోయ్యాముా.. గొల్లుమన్నాము

చక్కనయ్యా చందమామా ఎక్కడున్నావూ.. నీవు లేక దిక్కులేని చుక్కలైనామూ

మబ్బు మబ్బు మాటున ఈ మసక చీకటి చాటున ||2||

బిక్కు బిక్కున దిక్కులన్నీ తిరుగుతున్నాముా.. వెతుకుతున్నాముా..

చక్కనయ్యా చందమామా ఎక్కడున్నావూ.. నీవు లేక దిక్కులేని చుక్కలైనామూ

దారి తప్పి పోతివో నీ వారి సంగతి మరచినావో ||2||

ఏ రాణి వాసములోన చేరి రాజువై నావో.. రాలేకవున్నావో...

చక్కనయ్యా చందమామా ఎక్కడున్నావూ.. నీవు లేక దిక్కులేని చుక్కలైనామూ

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy